
క్లుప్తంగా

చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

ఒంగోలు: స్థానిక జిల్లా కోర్టు భవనాల సముదాయం ఆవరణలో చలివేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి ప్రారంభించారు. సోమవారం ఉదయం స్థానిక కోర్టు భవనాల సముదాయం ఆవరణలో ఒంగోలు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన బొడ్డు భాస్కరరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటైంది. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా చల్లని నీటితో పాటు మజ్జిగను పంపిణీ చేశారు. మూడు నెలలపాటు ఈ చలివేంద్రాన్ని నిర్వహించనున్నట్లు బొడ్డు భాస్కరరావు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు 7వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో గుండ్లాపల్లి విద్యార్థి ప్రతిభ

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో పదో తరగతి చదివి పాఠశాలలో అత్యధికంగా 565 మార్కులు సాధించిన సన్నపురెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 104వ ర్యాంకు సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రావు అభినందించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన హర్షవర్ధన్ రెడ్డిని అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు.

అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించాలి

ఒంగోలు సిటీ: డీ.ఈఐ.ఈడీ నాలుగో సెమిస్టర్ 2023–2025 బ్యాచ్ విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మంగళవారం లోపు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని డీఈఓ కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రూ.50 అపరాధ రుసుంతో ఈ నెల 27వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. పరీక్ష రుసుం రెగ్యులర్ విద్యార్థులు రూ.250, ప్రైవేటు విద్యార్థులు నాలుగు సబ్జెక్టులకు వరకు రూ.250, మూడు సబ్జెక్టుల వరకు రూ.175, రెండు సబ్జెక్టులకు రూ.150, ఒక్క సబ్జెక్టుకు రూ.125 చొప్పున కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు చెల్లించాలని తెలిపారు.

ఆయుష్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు

ఒంగోలు టౌన్: ఆయుష్‌లో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ ఉప సంచాలకులు పద్మజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు డిగ్రీ సర్టిఫికెట్లతో పాటుగా కంప్యూటర్ శిక్షణకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో ఆయుష్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 08592- 295770 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

నర్సింగ్ విద్యార్థిని అదృశ్యం

ఒంగోలు టౌన్: వేసవి సెలవులకు ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థిని అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. బాపట్ల జిల్లా కంకడం గ్రామానికి చెందిన నూర్‌బాష కాలేషా కుమార్తె సుభానీ బేగం (21) ఒంగోలులోని ఓ నర్సింగ్ కాలేజీలో మూడో సంవత్సరం బీఎస్సీ నర్సింగ్ చదువుకుంటోంది. ఈ నెల 12వ తేదీన కాలేజీకి వేసవి సెలవులు ఇచ్చారు. ఆమె ఇంటికి వెళ్లలేదు. 20వ తేదీ నుంచి ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తోంది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు కాలేజీ వద్దకు వచ్చి విచారించారు. 12వ తేదీనే సుభానీ బేగం ఊరికి వెళ్లినట్లు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

విశ్వమేధావి బాబాసాహెబ్ అంబేడ్కర్

ఒంగోలు సబర్బన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ దేశానికే కాదు విశ్వానికే మార్గదర్శిగా, దిక్సూచిగా ఉన్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ కొనియాడారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జిల్లా ఎస్సీ మోర్చా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వాలు అనేక రకాలుగా, అనేక సమయాల్లో ఆయన్ను అవమానిస్తే, నేడు బీజేపీ నాటి వాజపేయి నుంచి నేటి నరేంద్రమోడీ వరకు ఆయన గౌరవాన్ని పెంచుతున్నారన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జి.దేవానంద్ మాట్లాడుతూ రాజ్యాంగానికి ఏదో జరుగుతుందని కాంగ్రెస్ దుష్ట శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఎండగట్టారు. మాజీ ఎంఎల్‌ఏ దారా సాంబయ్య మాట్లాడుతూ అంబేడ్కర్‌ను అవమాన పరచిన నాటి కాంగ్రెస్ నాయకుల తీరు, వాస్తవాలను నేటి తరం తెలుసుకోవాలన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పి.లక్ష్మణ్, డి.శివాజీ, పిచ్చయ్య, ఎం.అమరసింహం, యానం యోగయ్య యాదవ్, ఆర్.అజయ్, నాగేశ్వరరావు, వీరభద్రాచారి, బాలకోటయ్య, కొండవీటి విజయలక్ష్మి, పాద అపర్ణ, రమాదేవి, ఆశారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

- ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు


మాట్లాడుతున్న చుండూరు రవిబాబు

ఒంగోలు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు కోరారు. సోమవారం ఒంగోలులోని 3వ డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులందరూ సమష్టిగా కష్టపడి పనిచేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బూత్ కమిటీల నియామకానికి సంబంధించి చర్చించారు. అనంతరం 3వ డివిజన్ నాయకులు చుండూరు రవిబాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నగరికంటి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్, మహిళా విభాగం పార్టీ కార్యదర్శి భూమిరెడ్డి రమణమ్మ, చాన్‌బాషా, 3వ డివిజన్ అధ్యక్షుడు గున్న అమర్, మహిళా నాయకులు అప్సర్‌బేగం, సంపత్, గుడ్డల వెంకటేశ్వర్లు, ప్రసన్న, మేరీ, కార్తీక్, ఎస్కే సలాం, ఖాదర్‌బాషా, పవన్, సుజాత, ఇండ్ల చిన్న, వెంకటేశ్వర్లు, రఫీ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పండి



నిరసన తెలుపుతున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పీఓడబ్ల్యూ నాయకులు, కార్యకర్తలు


సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం లేదంటూ ప్రదర్శన

- హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
- కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు

ఒంగోలు టౌన్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలల దాటుతున్నా ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అసలు సూపర్ సిక్స్ పథకాలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 176 హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిపాటి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని 19 నుంచి 59 ఏళ్ల వరకు ప్రతి మహిళకు ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చిందని, పథకం అమలుకు రూ.28,800 కోట్లు అవసరం కాగా బడ్జెట్లో నయా పైసా కూడా కేటాయించలేదని చెప్పారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని చెప్పాడని, దీనికి రూ.4 వేల కోట్లు అవసరం కాగా బడ్జెట్లో కేవలం రూ.2800 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. బడికి వెళ్లే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పిన చంద్రబాబు తల్లికి వందనం పథకానికి రూ.13 వేల కోట్లు అవసరం కాగా రూ.9 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దగా చేయడమేనన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి రైతుకు ప్రారంభ పెట్టుబడి కింద రూ.20 వేలు ఇస్తానని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు దానికి కూడా ఎగ్గొట్టేందుకు ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ మాట్లాడుతూ సున్నా వడ్డీ పథకం కింద రూ.3 నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తానని మహిళలకు హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు దాని ఊసే లేదని విమర్శించారు. చంద్రబాబు మద్యం పాలసీ వలన ప్రతి ఏడాది కొత్తగా 10 శాతం మంది తాగుడుకు బానిసలవుతున్నారని విమర్శించారు. ధర్నాలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మోహన్, వివిధ సంఘాల నాయకులు కె.నాంచార్లు, భారతి, జానకి, మంజుల, శ్రావణి, మణి, కొంగర నరసింహం, తిరుమల రావు, శ్యాం, మోహన రెడ్డి, జాలయ్య, యానాదమ్మ, సుబ్బులమ్మ, సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు. ధర్నాలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్న వైనాన్ని కళ్లకు కట్టినట్టు ప్రదర్శించడం ఆకట్టుకుంది.

సచివాలయ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి


కమిషనర్‌కు కార్యదర్శుల సమస్యలు వివరిస్తున్న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సచివాలయ కార్యదర్శుల ప్రధాన సమస్యలను ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా నాయకులు ఒంగోలు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సోమవారం కలిశారు. ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.శరత్‌బాబు, కార్యదర్శి ఆర్సీహెచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు మునిసిపల్ కమిషనర్‌ను కలిసి సచివాలయ కార్యదర్శుల సమస్యలు విన్నవించారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు క్యాజువల్ లీవ్ మంజూరు కోసం ఉన్న ఇబ్బందులు తొలగించాలని, ప్రభుత్వ సెలవు దినాల్లో పనిచేయించడం తగ్గించాలని కోరారు. సెలవు దినాల్లో పనిచేసే వారికి ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగినులు సాయంత్రం 6 గంటల తర్వాత చేస్తున్న పనిని తగ్గించాలని కోరారు. సచివాలయ ఉద్యోగుల సర్వీసులకు సంబంధించి మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని, మునిసిపల్ పరిధిలోని సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ లిస్టులు తయారు చేయడంలో జరుగుచున్న ఇబ్బందులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సచివాలయ ఉద్యోగులు ఎప్పుడూ ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. క్యాజువల్ లివు మంజూరులో ఉన్న ఇబ్బందులను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని, మహిళా ఉద్యోగులు ఎప్పుడూ ఇబ్బంది పడకుండా చూస్తామని, ఉద్యోగుల సర్వీసు విషయాల్లో పరిష్కారం కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు. అసోసియేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బి.ఏడుకొండలు, ఒంగోలు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి మంజేశ్, షేక్ మగ్దుం షరీఫ్, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.మాధవి, జిల్లా చైర్మన్ కె.కోటేశ్వరమ్మ, కన్వీనర్ సీహెచ్ శిరీష, సచివాలయ ఉద్యోగ ప్రతినిధులు వి.హరిబాబు, పి.రవికుమార్, బి.నాగార్జునరెడ్డి, ఆర్సీ అంజి, విష్ణు, మహేష్, బాష, అనూష, మనోజ్ఞ, అంజనీ, కార్యవర్గ సభ్యులు పి.సునీల్ కుమార్, రవితేజ, కరిముల్లా పాల్గొన్నారు.

హైస్కూల్లో ప్రాథమిక తరగతుల విలీనం విరమించుకోవాలి

ఒంగోలు సిటీ: హైస్కూల్లో ప్రాథమిక తరగతులను విలీనం చేయడం విరమించుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బి.అశోక్‌కుమార్, ఐఫియా కౌన్సిలర్స్ ఎం.రాఘవ రావు పీవీ సుబ్బారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను అలానే కొనసాగించాలన్నారు. అంతటితో ఆగకుండా 1,2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేస్తామని విద్యా శాఖ పేర్కొనటం సమంజసంగా లేదన్నారు. 117 జీవో పూర్తిగా రద్దు చేసి హైస్కూల్లోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపి ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారులు 1,2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేస్తే ప్రాథమిక విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందని చెప్పారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయండి


సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేస్తున్న వినియోగదారులు

నాగులుప్పలపాడు: స్మార్ట్ మీటర్లు వెంటనే రద్దుచేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఉప్పుగుండూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు జె జయంతి బాబు మాట్లాడుతూ అదానీ కంపెనీలకు లాభాలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. తద్వారా వేలాది రూపాయల కరెంట్ బిల్లులు రావడంతో పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలు, చిన్న రైస్ మిల్లుల వారు బిల్లులు కట్టలేక మూతవేసే పరిస్థితి తలెత్తిందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత ఒక్కొక్కరికి రూ.20 వేల నుంచి రూ.45 వేల వరకు బిల్లులు రావడంతో దానిపై విద్యుత్ ఎస్ఈ, డీఈ స్థాయి అధికారులను అడిగితే ఒకసారి బిల్లు వచ్చిన తరువాత కట్టాల్సిందేనని తమ చేతుల్లో ఏమీ లేదని సమాధానమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగింపు నిర్ణయం మానుకోవాలన్నారు.

27న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఒంగోలు సిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలుకా ఎన్నికలు ఈ నెల 27వ తేదీ ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం కాంపౌండ్‌లోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవన్‌లో నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ మసూద్ అలీని నియమించినట్లు పేర్కొన్నారు.


మోడల్ ఈఏపీ సెట్ విజయవంతం

ఒంగోలు సిటీ: ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో మోడల్ ఈఏపీ సెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పేస్ కాలేజీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ ఆర్.వీ రాంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బాగా ఉద్యోగ అవకాశాలు దొరుకుతున్నాయని, ఇంజినీరింగ్‌ను విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందంటూ వివిధ కోర్సుల ప్రత్యేకతలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ వినోద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూనే మరోవైపు విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించే కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగానే మోడల్ ఈఏపీ సెట్ నిర్వహించామన్నారు. పరీక్ష రాయడంతో ఆన్‌లైన్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన పెరిగిందని, పరీక్ష పట్ల భయం పోయిందని, మంచిర్యాంకు సాధించేందుకు ఈ పరీక్ష బాగా ఉపయోగపడిందని, ఎస్ఎఫ్ఐ సంఘానికి, దగ్గరుండి అనుమానాలను నివృత్తి చేసిన పేస్ కాలేజీ సిబ్బందికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, నాయకులు దేవా, విజయ్, ప్రవీణ్, ససంత్, హేమంత్, నవీన్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు మెడికల్ కిట్లు పంపిణీ

మద్దిపాడు: మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ఉపాధి హామీ కూలీల కోసం మండల టీడీపీ అధ్యక్షుడు మండవ జయంత్ బాబు చేతుల మీదుగా మెడికల్ కిట్, షేడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో ధనంజయవర్మ, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, టెక్నికల్ ఇంజినీర్ కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు స్టడీ మెటీరియల్


స్టడీ మెటీరియల్‌ను ప్రదర్శిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు సబర్బన్: అంగన్‌వాడీ కేంద్రాలకు ఐటీసీ సంస్థ అందజేసిన స్టడీ మెటీరియల్‌ను సోమవారం తన ఛాంబర్‌లో పలువురు అధికారులతో కలిసి కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఐటీసీ సంస్థ స్టడీ మెటీరియల్ అందజేసిందన్నారు. ఐసీడీఎస్ పీడీ హేన సుజన, ఐటీసీ ప్రతినిధులు వెంకటలక్ష్మి, హరిణి, సార్ప్స్ ప్రతినిధి సునీల్ పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖకు ఐదు అంబులెన్స్‌లు

ఇంటర్‌రైజ్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు 5 బీఎల్ఎస్ అంబులెన్స్‌లను అందజేసింది. స్థానిక ప్రకాశం భవన్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అంబులెన్స్‌లను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సోమవారం అందజేశారు. ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.విద్యాసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, ఎస్ఈఎల్ తరఫున ప్రాజెక్ట్ హెడ్ కె.శివకుమార్, టీమ్ లీడర్ సురేశ్‌బాబు, సింహపురి సీఎస్ఆర్ కో ఆర్డినేటర్ దండా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్‌తో మోసం


ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ దామోదర్

ఒంగోలు టౌన్: విజయవాడకు చెందిన ఒక వ్యక్తి తనకు ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.3.60 లక్షలు వసూలు చేసి నకిలీ అపాయిమెంట్ ఆర్డర్ ఇచ్చి మోసం చేశాడని చీమకుర్తి మండలం కూనంనేనివారిపాలేనికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. డబ్బులు తిరిగి వాపసు ఇవ్వమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని వాపోయాడు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి 73 మంది వచ్చి ఫిర్యాదు చేశారు. ఒంగోలుకు చిట్‌ఫండ్‌లో కంభం గ్రామానికి చెందిన ఏజెంట్ ద్వారా నెలకు రూ.10 వేలు చీటి డబ్బులు కట్టించుకున్నారని, 48 నెలలు కట్టిన తరువాత ఇప్పుడు డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారని బేస్తవారిపేట గ్రామానికి చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. బి.బిట్రగుంటకు చెందిన ఒకరు గొర్రెలు, కొదమ పిల్లలను అమ్మిస్తానంటూ తీసుకొని రూ.4.50 లక్షలు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని దేవరంపాడు గ్రామానికి చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వారితో ముఖాముఖి మాట్లాడి సమస్య పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసాలు, కుటుంబ సమస్యలతో వచ్చిన బాధితులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ రమణకుమార్, మహిళా పీఎస్ సీఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, సీసీఎస్ సీఐ జగదీష్, ప్రజా సమస్య పరిష్కార వేదిక ఎస్సైలు షేక్ రజియా సుల్తానా, ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత


దాత కుంచాల శ్రీనివాసులును సత్కరిస్తున్న ఎంఈఓ వెంకారెడ్డి, ఉపాధ్యాయులు

సంతనూతలపాడు: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన మెరిట్ విద్యార్థులకు దాత కుంచాల శ్రీనివాసులు రూ.80 వేల ప్రోత్సాహక నగదును పంపిణీ చేశారు. సంతనూతలపాడు మండలం గుడిపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో గ్రామానికి చెందిన వ్యాపారవేత్త హైదరాబాదులో ఉంటున్న కుంచాల శ్రీనివాసులు, సుహాసిని దంపతులు పాల్గొని విద్యార్థులకు ఈ మేరకు ప్రోత్సాహకాలు అందజేశారు. సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.కవితాదేవి అధ్యక్షత వహించారు. ఒకటి నుంచి 8వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలను ఎంఈఓ డీ వెంకారెడ్డి, హెచ్ఎం.కవితాదేవి, దాత కుంచాల శ్రీనివాసులు, సుభాషిణి దంపతులు ఈ సందర్భంగా పంపిణీ చేశారు.

వడదెబ్బపై ప్రజల్లో అవగాహన కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

ఒంగోలు టౌన్: ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఆషా నోడల్ ఆఫీసర్లతో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వడదెబ్బ మరణాలను నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి చెప్పారు. ప్రతి ఆశా కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కిల్కారి ప్రోగ్రామ్ ఆవశ్యకతను గర్భిణులకు వివరించి చెప్పాలన్నారు. ఫోన్ ద్వారా కిల్కారి ఇచ్చే సూచనలు, సలహాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. 01244451660 నంబర్‌ను ఫోన్‌లో సేవ్ చేసుకుంటే మొబైల్‌లో కాల్ వచ్చినప్పుడు సలహాలు వినవచ్చన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా సీవై టీబీ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా టీబీ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి చెప్పారు. కార్యక్రమంలో కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, డీపీఎం సౌజన్య, జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ, డీపీహెచ్ఎన్ఓ సుగుణమ్మ, డీసీఎం రాజేశ్వరి, జిల్లా మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు మార్కెట్ యార్డ్‌లో అక్రమాలపై ఫిర్యాదు

సంతనూతలపాడు: మండల కేంద్రంలోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అనేక అక్రమాలు జరిగాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపించి నిజా నిజాలు వెలికి తీయాలని సంతనూతలపాడు గ్రామ నివాసి కుంచాల వీరబ్రహ్మయ్య తండ్రి వీరయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఉన్నతాధికారులకు మరోసారి ఫిర్యాదు చేశారు. సంతనూతలపాడు గ్రామానికి పేరు తీసుకొచ్చిన సంతను మార్కెట్ యార్డ్ లో ప్రారంభించాలని విన్నవించారు. 2015 నుంచి 2023కు సంబంధించి సంత ద్వారా దాదాపుగా రూ.5 కోట్లు ఆదాయం వచ్చిందని, ఈ-పర్మిట్ ద్వారా రూ.49 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ మొత్తం ఆదాయాన్ని మార్కెట్ యార్డ్ లో పనిచేసిన అధికారులు కొంతమందితో కుమ్మక్కై విచ్చలవిడిగా ఖర్చు చేశారని ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో ఖర్చు చేసిన దాదాపు రూ.3.18 కోట్లపై విచారణ చేసి ప్రభుత్వ ధనాన్ని వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై గతంలో ఫిర్యాదు చేసినా ఎటువంటి విచారణ చేపట్టలేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టాలని ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పించే సంతను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.

రైతుల సమస్యలు తెలుసుకున్న కళ్యాణ్ చక్రవర్తి


రైతుల సమస్యలు తెలుసుకుంటున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యకళ్యాణ్ చక్రవర్తి

ఒంగోలు సిటీ: ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి సోమవారం ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనగ, పొగాకు రైతులతో మాట్లాడారు. పంటలు వేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందుల గురించి ఆరా తీశారు. పొగాకు, శనగ పంటకు ప్రస్తుతం ఉన్న గిట్టుబాటు ధర, వేలం జరుగుతున్న తీరు తదితర అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పొగాకు, శనగ రైతులకు మరింత గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్‌రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు రాయపాటి అజయ్ పాల్గొన్నారు.